

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

*ISO 9001:2015 Certified Service Organization* రిజిస్టర్డ్ నెం.113/2024

# వార్తా వాహిని

డిసెంబర్ నెల కాపీ

**నెలవారీ పత్రిక**

## ప్రకాశం జిల్లాలో నూతన క్లబ్‌ల ప్రమాణ స్వీకారాలు

లోపలి పేజీలలో...

## ఆర్యవైశ్య కుటుంబానికి VJI భరోసా

## గుంటూరులో మొట్ట మొదటిగా $V^3$ బిజినెస్ గ్రూపు ప్రారంభం



An.Vasavi Jagruti*VJF
Dr.తిరివీధి వేణుగోపాల్
Founder President



మన సంస్థ యొక్క సోషల్ మీడియాని ఫాలో అవ్వండి

VASAVI JAGRUTI INTERNATIONAL


అడ్రస్ :
వాసవి జాగృతి ఇంటర్నేషనల్
17-175, ఇంద్రప్రస్థ, ఏలూరు.

సంప్రదించవలసిన ఫోన్ నెం : 9281044599, 9281144599



VASAVI JAGRUTI INTERNATIONAL

Regd no.113/2024

# శ్రీ వాసవీ ప్రార్థనా గీతం

ఓ జగజ్జననీ, శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ... ॥ ఓ జగజ్జననీ ॥
సమైక్యతే బంధంగా, సేవే పరమావధిగా, సుఖ, శాంతులు ఇలలో
కలకాలం విలసిల్లగా... మానవతా, సహకారం, దాతృత్వం,
చేయూతలు నరనరాన ప్రవహించి... జగతి ప్రగతి వికసించగా
నీవే ఆలంబనగా, నీ నామమే స్ఫూర్తిగా, శంఖమూది
ప్రపంచ జాగృతి స్వరమే పలికించగా...
ఓ జగజ్జననీ శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ...*

రచన : "కవిరత్న" డా॥ చింతల శ్రీనివాస్ **

VASAVI JAGRUTI INTERNATIONAL
Regd no.113/2024

## ప్రతిజ్ఞ

విశ్వమాత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి బిడ్డలం అయిన మేము నిస్వార్థ చింతనతో, నిష్పక్షపాతంగా సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తూ కుల, మత, ప్రాంత, వర్గాలతో సంబంధం లేకుండా అందరికీ సేవలు అందిస్తూ స్నేహ, సేవ భావాలను పెంపొందిస్తూ ఉత్తమ నాయకులుగా ఆదర్శంగా నిలుస్తామని ఆర్యవైశ్య జాతి ఐక్యతా విలువలను జాగృత పరుస్తూ నా కుటుంబంతో కలిసి సానుకూల భావాలతో కృషి చేస్తానని నా మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను.

జైవాసవి...

రచన : An.నారాయణం తులసి స్వప్న

### వాసవి గాయిత్రి మంత్రం

ఓం వాసవాంబాయ విద్మహే:
కుసుమ పుత్రైశ్చ ధీమహి:
తన్నో వాసవి ప్రచోదయాత్

### వాసవి మూల మంత్రం

ఓమ్ హ్రీమ్ శ్రీమ్ క్లీమ్ ఐమ్ గ్లామ్
వమ్ వాసవి కన్యకే మహ్యాం
సర్వ సౌభాగ్యం వాసవి దేవ్యై నమః

# VJI CHARTER GOVERNORS



**Krishna District**

**An. Alamuri Amarnadh**



**Guntur District**

**An. Ranga Ratnasri**



**Anakapalli District**

**An.Sreenadhu Venkata Madhava**



**West Godavari District**

**An.Srikakulapu Kali Krishna**



**Visakhapatnam District**

**An.Badam Naga Venkata Kamala Sri**

## V$^{3}$GARTHAPURI BUSINESS GROUP

## (VASAVI VYAPARA VIKAS)













వాసవి జాగృతి ఇంటర్నేషనల్ నందు మరొక సువర్ణ అధ్యాయానికి వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారి ఆధ్వర్యంలో నాంది పలికింది. ఆర్యవైశ్య వ్యాపారస్తుల అభివృద్ధి కొరకు, వారిలో ఐక్యత పెంపొందించేందుకు V3 (వాసవి వ్యాపార వికాస్) గర్తపురి బిజినెస్ గ్రూపును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుంటూరు జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ రంగా రత్నశ్రీకు, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ VMC కార్డ్ మరియు Vక్యూబ్ ఇన్చార్జ్ ఆర్యన్ రంగా చంద్రశేఖర్ కు గర్తపురి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులకు, చైర్మన్ కు, సభ్యులకు న హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి భరోసా

నంద్యాలలో ఉన్న మన ఆర్యవైశ్య సోదరుడు నాగరాజు, సావిత్రమ్మ వారి కుమారుడు రవికుమార్ స్థానికంగా ఉన్నటువంటి వ్యక్తుల వలన ఇబ్బందులు పడుతూ వారు ఒక సూసైడ్ నోట్ ను వీడియో రూపంలో సెండ్ చేయడం జరిగినది. ఆ విషయం గురించి వెంటనే స్పందించి మన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరపున నంద్యాల వెళ్లి మూడు రోజులుగా అక్కడ ఉన్న

స్థానిక ఆర్యవైశ్య నాయకులతో కలిసి ఈ సమస్యపై చర్చించడం జరిగినది. దాని ఫలితంగా నాగరాజు వారి కుటుంబ సభ్యులు అజ్ఞాతం వీడి నంద్యాలకు రావడం జరిగింది. నాగరాజు కుటుంబ సభ్యులను కలిసి వారికి సంఘీభావం తెలియచేసే ఈ సమస్యపై ఎటువంటి పోరాటం చేయడానికి అయినా మీతో పాటు వాసవి జాగృతి సభ్యులందరూ తోడుగా ఉంటారు అని ఒక భరోసా ను కల్పించి వారికి మనోధైర్యాన్ని ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్య నాయకులు పాల్గొనడం జరిగింది.





ఈ విషయం తెలుసుకున్న నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కండే శ్యామ్ సుందర్ లాల్, నంద్యాల జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్తలు చొరవ తీసుకొని నాగరాజు తో ఫోన్ లో మాట్లాడి నీకు న్యాయం చేస్తామని నంద్యాల కు పిలిపించి సమస్యను మంత్రివర్యులు Nmd.ఫరూక్ గారి దృష్టికి తీసుకు పోగా ఆయన వెంటనే స్పందించి పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ఈ సమస్యను 24 గంటల్లో పరిష్కరించవలసినదిగా ఆదేశించారు. మంత్రిగారు చెప్పినట్టే 24 గంటలు తిరగక ముందే షాపు ఖాళీ చేయించి యజమాని నాగరాజుకు తాళాలు అందజేయడం జరిగింది.





నంద్యాల స్టేట్ బ్యాంక్ కాలనీ నందుగల నంద్యాల గార్డెన్స్ అపార్ట్మెంట్ నందు ఆర్యన్. మల్లిపెద్ది నాగరాజు, మోటివేషనల్ ట్రైనర్ Dr. వాసవి దేవి గారిచే మన సంస్థ వాసవి జాగృతి ఇంటర్నేషనల్ కార్యకలాపాల గురించి డిస్కౌంట్ కార్డు గురించి వివరించడం అయినది.

# VASAVI JAGRUTI INTERNATIONAL

## COACHES



**An.Swapna Potta**



**An.Thanguturu Sruthi**



**An.Narayanam Thulasi**



**An.Ratnasri Ranga**



**An.Nadella Sreenivasulu**



**An.Grandhi Gangadhara Praveen**



**An.Parasu Venkata Naga Raju**



**An.Sanchitha Annavarapu**

## ప్రకాశం జిల్లాలో వాసవి జాగృతి నూతన క్లబ్ మిత్రమండలి గిద్దలూరు








వాసవి జాగృతి ఇంటర్నేషనల్ జెండా ప్రకాశం జిల్లాలో కూడా ఎగరవేయడం జరిగిందని సంతోషంగా తెలియజేస్తున్నాము. ప్రకాశం జిల్లాలో వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు ను మొట్టమొదటి క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సంతోషంగా తెలియజేస్తున్నాము. వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు నూతన క్లబ్ Dr. తిరువీధి వేణుగోపాల్ గారి చేత ఆవిష్కరింప చేయడం జరిగింది.




ది.21-12-2024 ఆదివారం రోజున వాసవి జాగృతి మిత్రమండలి గిద్దలూరు క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా 5 సహాకారి లోన్స్ గిద్దలూరు క్లబ్ కు అందించుట జరుగుతుందని సంతోషంగా తెలియజేస్తున్నాము.

**మీ ప్రయత్నం లేకపోతే.. మీకు విజయం రాదు. కానీ, మీరు ప్రయత్నిస్తే.. ఓటమి రాదు.**

## ప్రకాశం జిల్లాలో వాసవి జాగృతి నూతన క్లబ్ దర్శి ప్రమాణస్వీకార కార్యక్రమం






వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో వాసవి జాగృతి క్లబ్ దర్శి నూతన క్లబ్ & నూతన కార్యవర్గ ప్రమాణం స్వీకార కార్యక్రమాన్ని 22/12/2025 ఆదివారం రాత్రి నిర్వహించడం జరిగింది. 49 మంది సభ్యులతో అంగరంగ వైభవంగా ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులకు మరియు కార్యవర్గ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.




**మీరు మీ భవిష్యత్తును మార్చలేరు. కానీ, మీ అలవాట్లను మార్చుకోగలరు.**
**కాబట్టి.. మీ అలవాట్లు.. మీ భవిష్యత్తును మారుస్తాయి. - అబ్దుల్ కలాం**

# VASAVI JAGRUTI INTERNATIONAL

## TRAINERS



An. Namburi R.C.S Nageswara Rao (Naresh)



An. Vutukuri Kiran Kumar



An.Nulu Mohankumar



An.Sadhu Venkata Praveen Kumar



An.Revathi Gudiguntla



An.Ranga Chandra Sekhar

అమ్మా నాన్నలకు మనం ఇచ్చే నిజమైన కానుక

ఏమిటంటే వాళ్ళు ఇచ్చిన జన్మని

వాళ్ళు పెట్టిన పేరుని చెడగొట్టకుండా జీవితాంతం ఉండడమే

వాయిస్ మాది ఛాయిస్ మీది

## వాసవి జాగృతి క్లబ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు వర్ధంతి వేడుకలు









72వ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి కార్యక్రమం హనుమాన్ జంక్షన్ లో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ Dr. తిరువీధి వేణుగోపాల్ గారి సమక్షంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ హనుమాన్ జంక్షన్ క్లబ్ అధ్యక్షులు,కార్యదర్శి,కోశాధికారి మరియు సభ్యులు పాల్గొనడం జరిగినది.




వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆఫీస్, ఏలూరునకు వాకర్స్ ఇంటర్నేషనల్ నాయకులు విచ్చేయడం జరిగినది.
















కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**, 17-175,Indraprastha Shantigram,Vatluru,Eluru-534007

Mobile:9281144599,9281044599

## నంద్యాల జిల్లాలో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి బంధం అనుబంధం









వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి బంధం అనుబంధం కార్యక్రమం నంద్యాల జిల్లాలో నిర్వహించడం జరిగింది అని తెలియజేస్తున్నాము.


మన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరపున మొదలుపెట్టిన యూట్యూబ్ ఛానల్ 1000 సబ్స్క్రైబర్స్ కి రీచ్ అయినాము. ఈ సక్సెస్ కి తోడ్పడిన ఆర్యన్స్ అందరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నాము.












































కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**,17-175,Indraprastha Shantigram,Vatluru,Eluru-534007

Mobile:9281144599,9281044599






వాసవి జాగృతి ఇంటర్నేషనల్ విజయవాడ లో V001J జిల్లా లో మరి ఒక నూతన క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ క్లబ్ విజయవాడ యొక్క CL 04 PST ఫారం జిల్లా గవర్నర్ టీమ్ పాయకాపురం వాసవి అమ్మవారి గుడిలో ఇవ్వడం జరిగింది. నూతన క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ టీమ్ సభ్యులు కి అధ్యక్షులు పులికొండ హనుమంతరావు గారికి కార్యదర్శి కొల్లి మల్లికార్జున కుమార్ గారికి కోశాధికారి స్వామి రవికుమార్ గారికి అభినందనలు.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లో మొట్టమొదటి వనిత క్లబ్ భీమవరంలో ఏర్పాటు చేయుచున్నారు.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లో మొట్టమొదటి వనిత క్లబ్ భీమవరంలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాము ఇప్పటికీ సుమారుగా 30 మంది జాయిన్ అవ్వడం కూడా జరిగింది.





**ఒక మంచి పుస్తకంవందమంది మిత్రులతో సమానం..కానీ, ఒక మంచి స్నేహితుడుఒక గ్రంథాలయంలో సమానం.**

**- అబ్దుల్ కలాం**

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు రూపొందించి నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలు



గుప్పెడు బియ్యం



పల్లెకు పోదాం ఛలో ఛలో




విందు వినోదం



స్వచ్ఛభారత్




సహకారి (వడ్డీ లేని రుణాలు)




సామూహిక కళ్యాణమస్తు



వాసవి వ్యాపార వికాస్




ట్రైనింగ్స్ & కౌన్సెలింగ్



















జై వాసవి జై జై వాసవి ఆర్యవైశ్యులు అంటే వ్యాపారస్తులు వ్యాపారస్తులు అంటే ఆర్యవైశ్యులు అటువంటి మంచి గుర్తింపు ఉన్న ఆర్యవైశ్య వ్యాపారస్తుల మనుగడ నేటి కాలంలో చాలా కష్టతరంగా ఇబ్బందికరంగా మారింది ఆర్థికంగా చాలామంది ఆర్యవైశ్య చిరు వ్యాపారస్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారు ఈ ఇబ్బంది కరుణాకర్ కాలం తర్వాత ఇబ్బంది మరింతగా పెరిగింది హద్దులు కట్టలేక పెట్టుబడులు పెట్టలేక గుమస్తాల్ని చేర్చుకోలేక తీసుకొచ్చిన పెట్టుబడులకు వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్న ఆర్యవైశ్య చిరు వ్యాపారస్తుల జీవితాల్లోకి వెలుగులు తీసుకురావాలని సదుద్దేశంతో వ్యాపారికి సహకారి అని పేరుతో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు సహకారి అని వడ్డీ లేని రుణాన్ని క్లబ్బుల ద్వారా ఆర్యవైశ్య చిరు వ్యాపారస్తులకు పదివేల రూపాయలు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున వడ్డీ లేకుండా తిరిగి చెల్లించే పద్ధతి పై ఈరోజు వరకు 60 మంది ఆర్యవైశ్య చిరు వ్యాపారస్తులకు ఆరు లక్షల రూపాయలు అందించడం జరిగింది. ఈ పథకం ద్వారా లబ్ధిదారుల భూముల్లో చిరునవ్వును చూస్తూ వారికి ఆర్థికంగా సహాయపడుతున్న సహకారి దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ మొత్తాన్ని ఈ పదివేల రూపాయలు మొత్తాన్ని ఒక దాత దాతృత్వం ద్వారా సంస్థ స్వీకరించి సేకరించి ఆ మచ్చిన మొత్తాన్ని ఆ వచ్చిన మొత్తాన్ని ఒక లబ్ధిదారులకు దాత పేరు మీద ఇవ్వడం జరుగుతుంది ఒకసారి పదివేల రూపాయలు సహకారి దాత చెల్లిస్తే ప్రతి 10 నెలలకు వారి పేరు మీద ఒక లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది కావున క్లబ్బు నాయకులు ఈ విషయాన్ని గ్రహించి మీ క్లబ్బులో ఉన్న లేదా మీ గ్రామాలలో ఉన్న ఆర్యవైశ్య చెరువు వ్యాపారస్తులను గుర్తించి వారికి ఈ సహకారి మొత్తాన్ని అందించి వారి వ్యాపార అభివృద్ధి కొరకు సహకరించండి.

> జీవితంలో కష్టాలను ఎదుర్కొన్నప్పుడే...విజయాలను ఆస్వాదించగలం.
> - అబ్దుల్ కలాం

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర

భజే శ్రీ వాసవి దేవి బ్రహ్మ విష్ణు శివాత్మికం. పరాశక్తిం, జగర్ధాత్రియం కన్యకా పరమేశ్వరి నమస్తే వాసవి దేవి, నమస్తే విశ్వపావని, నమస్తే ప్రశంభత్యే, శ్రీ మాత్రే నమోనమ:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పురాణ గాథ విన్నవారికి, చదివినవారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. వైశ్యుల ఆరాధ్య దైవంగా వెలుగొందిన శ్రీ వాసవి అమ్మవారి యొక్క జీవిత చరిత్ర ఒక పురాణ గాధే కాదు ఆత్మరక్షణకై అగ్ని ప్రవేశం చేసి, విశ్వరూపం చూపి, తనను మోహించిన రాజు తన శాపంతో తలపగిలి చనిపోయేటట్లు చేసిన మహిమా ప్రధాయిని.



భారతావనిలోని నైమిశారిణ్యంలో మునులు యాగాలు చేస్తుండగా ఒక రోజు తపోసంపన్నుడైన శౌనిక మహర్షి అక్కడకు విచ్చేసారు. శౌనిక మహర్షి రాకకు మునులు ఆనందపడి వారిని సగౌరవంగా పూజించి వారిని ఈ విధంగా అడిగారు " ఓ మునీశ్వరా తమ చక్కని వాక్కులతో అష్టాదశ పురాణాలు గురించి తెలుసుకుని పుణ్యులమైతిమి. ఇపుడు వైశ్య ధర్మాలను, వారి జన్మ వృత్తాంతాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. కావున మాకు మీరు తెలియచేయమని " కోరారు. మునుల ప్రార్ధనను మన్నించి ఇలా చెప్పసాగారు " ఓ బ్రహ్మ కుమారులారా, మీరు శివానుగ్రహంతో, స్నేహ సంపత్తితో భూలోకంలో చిరకాలం వర్ధిల్లండి " అని దీవించారు. బ్రహ్మదేవుని కోరికపై భూమిని చేరిన వైశ్య పుత్రులు నిరహంకారులై, నిశ్చల హృదయులై, శివ సాన్నిత్యం కోరి ప్రకృతిని తలుచుకొని శివుని ప్రసన్నం గావించుకున్నారు. ఆ వైశ్య పుత్రులు కోరినట్లుగానే శివుడు వారిని వెంట తీసుకుని కైలాసాన్ని ప్రవేశించారు. కైలాసవాసులై, నిష్టాగరిష్టులై శివ పూజలో వెలుగొందుతున్న సమయాన ఒక విచిత్ర సంఘటన జరిగింది. కైలాసంలో నివశిస్తున్న వైశ్య మునులలో శంభు శ్రేష్ఠి అనే వైశ్యరత్నానికి మణివలే వెలిగే ఒక పుత్రిక కలదు. అమె పేరు దేవకి. అందాల ఆ కన్యకా మణి గుణము, అందము, భక్తి అన్నింటిలో సాటిలేనిదిగా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఒకనాడు శివసేవకై దేవకి బయలు దేరగా మార్గమధ్యంలో చిత్రకంఠుడు అనే గంధర్వుడు అమె అందాన్ని చూచి, ఆ కన్యను పెండ్లాడతానని అమె తండ్రి శంభుశ్రేష్ఠిని కోరాడు. మధ్యంతరుడు ఎంతగొప్పవాడైననూ కన్యను ఇచ్చుట పాపము. గంధర్వుడవైన నీతో వైశ్య పుత్రికకు కళ్యాణమా! కోరతగదు నీ ఉద్దేశ్యం మార్చుకోమని పలికాడు.

శంభుశ్రేష్ఠి మాటలు ఆ గంధర్వునకు ఆగ్రహం కలిగించాయి. అంతట యుక్తాయుక్తాలు

మరిచి నా కోరిక మన్నించక విరహాగ్నిలో నన్ను మ్రగ్గునట్లుగా చేసిన మీరు భూలోక వాసులు అగుదురు గాక మరియు ఆ కన్యక మూలముగా మీరు అగ్నికి ఆహుతులై మసి అగుదురు గాక అంటూ వారిని శపించాడు. ఆ శాపం విన్న శంభుశ్రేష్ఠి కామాంధుడవై ఆలోచనారహితుడవై శపించిన నీవు భూలోకంలో జన్మించి మా కుల కన్యనుగాంచి, విరహాగ్నిని పొంది ఆమె శాపంతో తల పగిలి చనిపోదువుగాక అని చిత్రకంఠుని శపించాడు.

అనంతరం కైలాసంలో పరమశివుడు పార్వతిని పెండ్లాడి వేడుకలు చేసుకుంటూ ఉండగా దేవతలు, సభకు విచ్చేసిన ప్రముఖులు అందరూ అమూల్యమైన కానుకలు తేగా, భూలోక వాసులు మాత్రం ఏమి తీసుకురాలేదు. దానికి కారణం తెలుపమని పరమేశ్వరుడు కుభేరుని ప్రశ్నించగా అపుడు కుభేరుడు పరమేశ్వరా తారకాసురుని ఉపద్రవం వలన భూలోక వాసులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా వాణిజ్యం వృత్తిగా గల వైశ్యపుంగవులు తపస్సు చేసి మీ కృపచే కైలాసం చేరుకోవడం వలన భూలోకంలో వాణిజ్యాలు, పుణ్య కార్యాలు తగ్గి నిరుపేదలై ఉన్నారు అని చెప్పాడు. అపుడు దేవదేవుడు, పార్వతిదేవి ఆలోచించి వైశ్యపుంగవులు తిరిగి భూలోకంలో నివశించే ఏర్పాటు చేయమని కుభేరుని కోరారు. వెంటనే పరమశివుడు వైశ్య ప్రముఖులను పిలిపించి ఓ వైశ్య ప్రముఖులారా! భూలోకంలో అష్టైశ్వర్యాలు, దేశ సౌభాగ్యాలు శోభిల్లటానికి మీరు తిరిగి భూలోకానికి వెళ్ళవలసి ఉన్నదని చెప్పారు. అంత శివుని ఆనతి విన్న ఆ వైశ్య పుంగవులు పరమేశ్వరా మేము చేసిన పాపము ఏమిటి? నీ పాద సేవకై కైలాసాన్ని చేరిన మమ్మల్ని వెళ్ళిపోమ్మని ఆజ్ఞాపించుట ఏలా? మమ్మల్ని కరుణించండి అంటూ ప్రార్థించారు.

అపుడు ఆ పరమేశ్వరుడు మీరు పెనుగొండలో **714** గోత్రములు గల వైశ్యులుగా అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో వెలుగొందునట్టుగా, మరో కైలాసమా అన్నట్టుగా ఏర్పరిచి అక్కడ నివశించి ధన్యులుకండి అని దీవించారు. అలా పెనుగొండలో వైశ్యులు **714** గోత్రాలతో ఆనందంగా ఉన్న సమయంలో పెండ్లికుల గోత్రంలో జన్మించిన సకల గుణ సంపన్నుడైనట్టి కుసుమశ్రేష్ఠి, ఆయన భార్య పతివ్రతా శిరోమణియగు కుసుమాంబ దంపతులు సంతానములేక



చింతిస్తూ ఉన్నారు. ఒకరోజు ఆ దంపతులు వారి కుల గురువైన భాస్కరాచార్యులు వారిని వారి ఇంటికి ఆహ్వానించి సగౌరవంగా ఆదరించి, పూజించి వారికి సంతానం కలిగే మార్గం చూపమని ప్రార్థించారు. అంత భాస్కరాచార్యులు వారితో మీరు విచారించవలసిన పనిలేదు. సాక్షాత్తు ఆ జగదీశ్వరియే మీ ఇంట జన్మిస్తుంది కాని శ్రీమన్నారాయణుని పుత్రునిగా పొందదానికి దశరథ మహారాజు పుత్రకామేష్ఠి యాగం చేసారు. కావున మీరు కూడా అట్టి యాగం చేసిన మీ కోరిక

ఫలిస్తుంది అని చెప్పారు. భాస్కరాచార్యులు తెలిపినట్లుగా కుసుమశ్రేష్ఠి తన భార్య కుసుమాంబతో కలిసి ఒక సుముహూర్తాన పుత్రకామేష్ఠి యాగాన్ని చేసారు. వారి భక్తి శ్రద్ధలకు ముగ్ధుడై అగ్ని



దేవుడు ప్రత్యక్షమై వారికి సంతాన ప్రాప్తికై పాయసం ఇచ్చారు. పాయసం తీసుకున్న ఆ దంపతులకు క్రీస్తుపూర్వం 2617 సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ దశమి శుక్రవారం పునర్వసు నక్షత్రాన వారికి ఒక పుత్రిక, ఒక పుత్రుడు జన్మించారు. సర్వాభరణ భూషితయై, కోటి కాంతుల ప్రకాశంతో వెలుగొందు తున్న ఆ పుత్రికను చూసి వారు సాక్ష్యాత్తు జగదీశ్వరి తమ ఇంట జన్మించిందని అనేక పూజలు చేసారు. 11వ రోజున వారివురికి నామకరణం జరిపించారు. భాస్కరా చార్యులు వారు వారి జన్మ జాతక చక్రాన్ని, జన్మ నక్ష త్రాన్ని చూసి బాలునకు విరూపాక్ష శ్రేష్ఠి అని, బాలికకు వాసవాంబి అని పేరు పెట్టారు. దినదిన ప్రవర్ధమానమై వారు పెరుగుతున్నారు. వాసవి ముద్దుల గుమ్మగా, అంద చందాల యువరాణిగా, చూపులకు కనుల పర్వంగా ఎదిగింది.





కుసుమ శ్రేష్ఠి వాసవాంబికకు వివాహము చెయాలని తగిన వరునికై వెతుకుతున్న సమయంలో ఒకనాడు మహేంద్రవరం రాజధానిగా పాలిస్తున్న చంద్రవంశపు రాజైన విష్ణువర్ధనుడు దిగ్విజయ



యాత్రను సాగించి తిరుగు ప్రయాణంలో పెనుగొండ సమీపంలో ఉన్న ఒక ఉద్యాన వనంలో బస చేశాడు. ద్వితీయ స్వర్గంలా కనిపిస్తున్న ఆ పట్టణం గురించి విని చూడవలెనని ఆతృత పడ్డాడు. అది తెలుసుకున్న పెనుగొండలో ప్రముఖులైన వైశ్యులు రాజుకు అమూల్యమైన బహుమతులు ఇచ్చి తమ పట్టణాన్ని దర్శించి, తమ ఆతిధ్యాన్ని స్వీకరించమని కోరారు. మహారాజు విష్ణువర్ధనుడు ఆనందంతో తన పరివారంతో బయలుదేరి మొదట నగరేశ్వర స్వామిని దర్శించి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించి నగర దర్శనానికి సాగారు. విష్ణువర్ధన మహారాజుని చూడాలని ప్రజలు వీధులు యందు బారులు తీరి నిలబడి ఉన్నారు. క్రమంగా రాజు గారు కుసుమశ్రేష్ఠి నివసించే వీధిలోనికి ప్రవేశించారు. ఆ సాయంసమయంలో వాసవాంబ నగరేశ్వర స్వామి దర్శనానికి చెలికత్తెలతో దేవాలయానికి బయలుదేరింది. అపురూప లావణ్య సౌందర్యంతో మెరుపుతీగలా సాగిన

ఆ కన్యక రూపం విష్ణువర్ధనుడు సమ్మోహితుడను చేసింది. అప్సరసల అందాన్ని తలదన్నే ఆ మంగళ స్వరూపిణి ఎవరు వివాహితయా..లేక కన్యక అంటూ అక్కడ ఉన్న వైశ్య పుత్రులను అడిగాడు. వారు రాజుగారి ఆంతర్యం కనుక్కొని కొంచెం భయంతో సమాధానం తెలుపుతూ, ఆమె సాక్షాత్తు ఆ జగదీశ్వరి వర పుత్రిక వాసవి అంటూ ఆ కన్యక జన్మవృత్తాంతం తెలియచేసారు. విష్ణువర్ధనుని హృదయ ఫలకంపై ఆమె రూపం చెదరటం లేదు. ఆమెను మోహించిన వాడై ఆ కన్యకను పొందాలనే నిశ్చయంతో ఉన్నాడు. రాజు గారి అభీష్టాన్ని గమనించిన వారి మంత్రి విజయసింహుడు వియ్యంతోనైనా, కయ్యంతోనైనా సరే మహారాజా ఆ కన్యతో మీకు పెండ్లి ఏర్పాట్లు కావిస్తానని




పలికాడు. మరునాడు కుసుమశ్రేష్ఠిని పిలిపించి రాజు గారి కోరికను వినిపించాడు. అపుడు మా వారి సమ్మతం, కన్యక అంగీకారం తెలుసుకుని మీకు తెలియచేస్తానని బదులు పలికాడు. అదేవిధంగా కుసుమశ్రేష్ఠి తన బంధువులను, ప్రముఖులను సమావేశపరచి కర్తవ్యం తెలియచేయమని అడిగాడు. వారిలో కొంతమంది మహారాజు అల్లుడుగా దొరకడం అదృష్టమని అంటే, విజ్ఞులైన మరి కొందరు రాజు గారి కోరిక తగదని, అన్యకులస్తుడు ఎంత గొప్పవాడైనా కన్యకను ఇచ్చుట మంచిది కాదని తీర్మానించారు. కానీ సైన్యసమేతంగా ఉన్న రాజు నుండి ప్రమాదం ఎదుర్కొనడానికి ఉపాయం అలోచించి త్వరలో మా యొక్క అభిప్రాయాన్ని తెలియచేస్తామని తెలిపారు.

విష్ణువర్ధన మహారాజు రాజధానికి చేరుకున్న మరునాడు వైశ్యులందరూ వారి కుల గురువైన



భాస్కరాచార్యులను కలిసి వారి సలహా మేరకు ఒక మహాసభ జరుపుకుని పరిస్థితిని చెప్పుకున్నారు. **612** గోత్రికులు రాజు కోరికను మన్నించినా పర్లేదు అని అన్నారు. కాని **102** గోత్రికులు వర్ణ సంకరణానికి ఒప్పుకోలేదు. ధర్మాన్ని కాపాడుకోవడానికి రాజు గారికి కన్యను ఇవ్వడం కుదరదని భాస్కరాచార్యులు రాజుగారికి రాయభారం పంపారు. కామమనస్కుడై,



వికల హృదయుడై ఉన్న రాజు ఏది ఏమైననూ కన్యక నా భార్య కావలసినదే నా కోరికను ఆపడం మీ వల్ల కాదు అని బెదిరించారు. రాజు గారి నుండి రాబోయే ఆపదకు భయపడి **612** గోత్రాలవారు కన్యకను రాజుగారికి ఇచ్చి వివాహం చేసి ప్రాణాలు కాపాడుకుందాం అని పలికారు. అపుడు భాస్కరాచార్యుల వారు వాసవి కన్యక జన్మ వృత్తాంతము


తెలిపి, కుల ధర్మాన్ని నిలబెట్టడానికై వాసవితో పాటు మీరు కూడా అగ్ని ప్రవేశం చేయాలని



కోరారు. వారు వాసవిని అభిప్రాయం కోరగా మూర్ఖుడైన, కామమోహితుడైన మహారాజు కోరికను మన్నించను. పెద్దలు అనుమతిస్తే అగ్నిప్రవేశం చేస్తానని పలుకుచూ, అగ్ని ప్రవేశానికి జంకుతున్న 612 గోత్రాలవారిని ఊరు విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించింది. నాతో



పాటు అగ్రిప్రవేశం చేస్తున్న ఈ 102 గోత్రాల వారు మోక్షం పొందుతారని కూడా పలికింది. దు:ఖ భారంతో ఉన్న వారికి తన విశ్వరూపం దర్శింపచేసింది. ఎన్నో బోధనలు చేసింది. ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు తన దివ్య దర్శనం తో పాటు ఉపదేశాలను బోధించింది. ఆపై 103 అగ్ని గుండాలు సిద్ధం చేయబడ్డాయి. కడసారిగా అందరూ నగరేశ్వర స్వామిని ప్రార్థించుకున్నారు. వాసవి అగ్ని ప్రవేశం చేయబోతూ ఎవరి మూలంగా ఈ 102 గోత్రిల వారు నాతో అగ్నికి ఆహుతి అవుతున్నారో ఆ మూలకారకుడు ఈ వార్త విన్నంటనే తలపగిలి చనిపోవుగాక అని శపించింది.



అంతేకాక ఈ 102 గోత్రాలవారు ఆర్యవైశ్యులై సిరిసంపదలతో తులతూగుతూ వర్ధిల్లితూ చరితార్థులవుతారని దీవెనలు ఇచ్చింది. కన్నులు కన్నీరు నిండగా ధర్మరక్షణార్థియై క్రీస్తుపూర్వం 2628వ సంవత్సరం మాఘశుద్ధ విదియ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించింది. ఆ సమయంలో శంకరుడు ప్రత్యక్షమై ఆమెను తన తొడపై కూర్చుండబెట్టికుని అగ్నిగుండం మధ్యలో ప్రకాశిస్తూ కనిపించారు. కన్యగా నిలిచి ధర్మ సంస్థాపనార్థం అగ్ని దీప్తియై వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర పుణ్యప్రదమైనది.





వ్యాసకర్త : An.VJF* తిరివీధి వరలక్ష్మీ